# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 28-05-2026 నుండి 03-06-2026

**గత రెండు రోజుల వాతావరణం**

రాష్ట్రంలో గత రెండు రోజులుగా వాతావరణం పొడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 39 నుండి 42 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు 28 నుండి 31 డిగ్రీల సెల్సియస్ గాను నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 39 నుండి 42 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 28 నుండి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**కూరగాయలు**

- తీవ్రమైన ఎండ నుండి మొక్కలను రక్షించడానికి 50% షేడ్‌నెట్ లేదా కొబ్బరి ఆకులు/అగ్రో షేడ్‌తో తాత్కాలిక నీడను ఏర్పాటు చేయాలి.
- ఉదయం లేదా సాయంత్రం సమయంలో అవసరానికి అనుగుణంగా నీరు పేట్టాలి.
- అధిక ఉష్ణోగ్రతల సమయంలో అధిక మోతాదులో నత్రజని ఎరువులను వేయకూడదు. అవసరమైతే నీటిలో కరిగే ఎరువులను తేలికపాటి ఆకుల పిచికారీ రూపంలో ఉపయోగించాలి.
- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే తెల్లదోమ, తామర పురుగులను నియంత్రించాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులను మరియు వైరస్ తెగుళ్ల వాహకాలను నివారించడానికి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ నీటిలో కలిపి పిచికారీ చేయాలి
- అధిక ఉష్ణోగ్రతలలో వేప నూనె లేదా సేంద్రీయ మందులు ఉపయోగించడం మంచిది.
- తీగ జాతి కూరగాయలు: కాయలు పగిలిపోవడం మరియు చేదు రుచిని తగ్గించేందుకు సమయానికి నీటిపారుదల చేపట్టాలి, నేల తేమలో ఆకస్మిక మార్పులు రాకుండా చూడాలి.
- ఆకుకూరలు: మృదువైన పెరుగుదల కోసం తగిన నీటిపారుదల చేపట్టాలి, చల్లటి సమయాలలో కోతలు చేపట్టాలి.
- మిరప పంట కోత అనంతరం వేసవి సూచనలు
    - ఎండిన, మరియు వైరస్ సోకిన వ్యాధిగ్రస్తమైన మిరప మొక్కలను పొలం నుండి తొలగించి నాశనం చేయాలి.
    - నేలలోని పురుగులు మరియు వ్యాధికారకాలను ఎండకు బయట పెట్టేందుకు లోతైన వేసవి దుక్కి చేయాలి.
    - పంట అవశేషాలు మరియు కలుపు మొక్కలను తొలగించి, అదే పొలంలో వరుసగా మిరప సాగు చేయకుండా చూడాలి.

- నేల ఆరోగ్యం మెరుగుపడేందుకు భూమి సిద్ధం సమయంలో బాగా కుళ్లిన పశువుల ఎరువు/కంపోస్ట్మరియు వేప పిండి వేయాలి.
- బిందు సేద్యం పరికరాలను శుభ్రపరచి మరమ్మతులు చేయాలి మరియు తదుపరి పంటకు ముందు నేల పరీక్ష చేయించాలి.

పండ్లు

- **మామిడి**
  - బాగా తయారైన లేత ఆకుపచ్చ రంగు కల్గిన పండ్లను మాత్రమే కోయాలి.
  - ఉష్ణోగ్రత తక్కువగా ఉండే ఉదయం లేదా సాయంత్రం సమయంలో కాయలను కోయాలి.
  - కాయలను 6 నుండి 7 సెంటీ మీటర్ల కాడతో కోయవలెను. భూమికి దగ్గరగా వున్నకాయలను 2- 3 సెంటీ మీటర్ల కాడతో కోయాలి. తద్వారా సొన స్రవించుట వల్ల హానిజరగకుండా కాయకాడ కనీసం 2 సెం.మీ. పొడవు ఉండేలా చూడాలి.
  - కోసిన పండ్లలో సొన తొలగించి, ప్రీ-కూలింగ్ చేయాలి, ఈ సమయంలో కాయల పైన చిన్న మచ్చ గాని లేదా చిన్నదెబ్బగాని తగిలిన యెడల అవి నిరాకరించబడతాయి.
  - సరాసరి 300-350 గ్రాములు తూగిన కాయలను గ్రేడింగ్ చేసి ఎన్నుకోవాలి.
- **జామ** - టీ దోమ మరియు కాంకర్ యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- **కమలంపండు** - వేసవిలో అధిక ఉష్ణోగ్రతల నుండి మొక్కలను కాపాడడానికి చైనాక్లే (కయోలిన్) ను 25 కేజీలు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలంలో పిచికారీ చేయాలి.
- **నిమ్మ మరియు బత్తాయి**
  - నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ రాలకుండా నివారించడానికి మరియు కాయ బాగా పెరగడానికి క్రమం తప్పకుండా నీరు అందించాలి.
  - అంబేబహార్ (జూలై-ఆగస్టు) పంటకోసం నిమ్మ మరియు బత్తాయిలో కాయ పెరుగుదలను మెరుగుపరచడానికి పొటాషియం నైట్రేట్ @ 10 g/l మరియు సిట్రస్స్పెషల్ @ 5 g/l నీటికి కలిపి పిచికారీ చేయాలి.
  - నిమ్మ తోటలలో గజ్జి సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేసి, ఆ పై కాపర్ ఆక్సిక్లోరైడ్ 50 WP @ 3 g/l నీటిలో పిచికారీ చేయాలి.
- నేరేడు - మే నెలలో పంటకు తగినంత నీటిపారుదల అందించడం వల్ల పండ్ల నాణ్యత మరియు పరిమాణం మెరుగుపడుతుంది.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **పసుపు**

  - ఆరోగ్యవంతమైన కొమ్ములని విత్తన పసుపుగా ఎంచుకోవాలి. ఒక కొమ్ముకి రెండు కణుపులు ఉండే విధంగా ఈకొమ్ములని కత్తిరించుకోవాలి. తల్లి కొమ్ములని పొడవుగా రెండుగా చీల్చి నాటుకోవాలి.
  - విత్తనంతో పాటు వచ్చే తెగుళ్ళని మరియు పురుగుల్ని నివారించడానికి విత్తన శుద్ధి తప్పని సరిగా చేసుకోవాలి. దీనికోసం మెటలాక్సిల్ + మాంకోజెబ్ (2.0మీ.లి/ఒకలీటరుకు ) మరియు ఇమిడాక్లోప్రిడ్(1.0మీ.లి/ఒకలీటరుకు ) ఉండే విధంగా ద్రావణాన్ని తాయారుచేసుకుని విత్తనాన్నిదాంట్లో అరగంట పాటు నాన బెట్టుకోవాలి.
  - అట్రాజిన్ అనే కలుపు మందును 500గ్రాములు ఒక ఎకరాకు ఉండే విధంగా పసుపు విత్తక ముందుగాని లేదా విత్తిన వెంటనే భూమి పై పిచికారీ చేసుకున్నట్లైతే కలుపు నుండి నివారణ లభిస్తుంది.

- **అల్లం:**

  - 8-10టన్నుల పశువుల ఎరువు, 150 కేజీల సూపర్ఫాస్ఫాట్లను చివరి దుక్కిలో వేసుకుని కలియదున్నాలి. బోదెపద్ధతిలో వేసుకున్నట్లైతే బోదెలను మరియు బెడ్పద్ధతిలో వేసుకున్నట్లైతే బెడ్లను మే మొదటి వారంలో సిద్ధం చేసుకోవాలి.
  - రెండు కణుపులు ఉండే దుంపల్ని ప్రోట్రేలలో పెంచడం ద్వారా 2.5 నుండి 3 క్వింటాళ్ల విత్తనం మాత్రమే అవసరం అవుతుంది. కానీ మొక్కలు ప్రధాన పొలంలో నాటేటపుడు నేటి తడి ఉండేటట్లు చూసుకోవాలి.
  - విత్తనంతో పాటు వచ్చే తెగుళ్ళని మరియు పురుగుల్ని నివారించడానికి విత్తనశుద్ధి తప్పని సరిగా చేసుకోవాలి. దీనికోసం మెటలాక్సిల్ + మాంకోజెబ్ (2.0మీ.లి/ఒకలీటరుకు) మరియు ఇమిడా క్లోప్రిడ్(1.0మీ.లి/ఒకలీటరుకు) ఉండే విధంగా ద్రావణాన్ని తాయారు చేసుకుని విత్తనాన్ని దాంట్లో అరగంట పాటు నానబెట్టుకోవాలి.

- **అలొవెరా** - కొత్త నాట్లలో భూమి సిద్ధం చేసి పిలకలను పొలంలో నాటుతారు. ఒక హెక్టారు విస్తీర్ణానికి సుమారు 10,000 పిలకలు అవసరం. క్రమం తప్పకుండా నీటిపారుదల అందించాలి.
- **అశ్వగంధ** - క్రమం తప్పకుండా నీటిపారుదల మరియు కలుపు నివారణ పనులు చేపట్టాలి.
- **లెమన్గ్రాస్** - ఆకు మచ్చ వ్యాధిని నియంత్రించడానికి బావిస్టిన్ 0.1% పిచికారీ చేయాలి. డైథేన్ M-45 (0.2%) ను 10–12 రోజుల వ్యవధిలో మూడు సార్లు మరియు కాపర్ ఆక్సీక్లోరైడ్ 0.3% ను 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.
- **జెరానియం:** నాటిన 4 నెలల తర్వాత పుష్పాలు తక్కువగా కనిపించడం, ఆకులు లేత ఆకుపచ్చ రంగులోకి మారడం మరియు నిమ్మ వాసన నుండి గులాబీ వాసనకు మారినప్పుడు కోతకు సిద్ధమవుతుంది. 10–12 ఆకులు కలిగిన చివరి కొమ్మలను పదునైన కొడవలితో కోసి వెంటనే నూనె సేకరణకు పంపాలి.

- **పుదీనా:** పంట ప్రారంభ దశలో క్రమం తప్పకుండా నీటిపారుదల, కలుపు తొలగింపు మరియు గుంటలు తీయడం చేయాలి. కలుపు నివారణకు సిన్‌బార్ లేదా పెండిమెథలిన్ @1 కిలో/హెక్టారు పోస్ట్ ఎమర్జెన్స్ పిచికారీ చేయాలి.
- **తులసి:** కోత చేపట్టాలి. కోతకు ముందు నీటిపారుదల నిలిపివేయాలి. కోసిన పంటను 4–5 గంటలు పొలంలోనే వదిలి ఉంచడం వల్ల తేమ మరియు పరిమాణం తగ్గుతుంది.
- **ధనియాలు**
    - ➢ విత్తిన ధనియాల పంటకు ఎండల తీవ్రత నుండి రక్షణ కోసం క్రమం తప్పకుండా తేలికపాటి నీటి తడులు ఇవ్వండి.
    - ➢ పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **మెంతులు** - కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.
- **ఆయిల్ పామ్** - కొత్తగా నాటిన తోటలలో మొవ్వకుళ్లు తెగులుపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ ఈ తెగులు లక్షణాలు కనిపిస్తే, తోటలోని అన్ని చెట్ల మొవ్వ భాగం తడిచేలా 300 మి.లీ నీటిలో 3 గ్రాముల క్లోరోతాలోనిల్ (కవచ్) లేదా 1 గ్రాముకార్బెండజిమ్ (బావిస్టిన్) కు 2 గ్రాములస్ట్రెప్టోమైసిన్సల్ఫేట్ (ప్లాంటామైసిన్) కలిపిన మిశ్రమంతో తడపాలి.

**పూలు**

**వర్షాకాలపు పూల పంటల కోసం పొలం తయారీ:**

MB నాగలి, కల్టివేటర్ మరియు రోటోవేటర్‌లను ఉపయోగించి, నేల మెత్తగా తయారయ్యేలా పొలాన్ని చక్కగా సిద్ధం చేయాలి. ఆ తర్వాత, ప్రాథమిక ఎరువుగా (basal dose) హెక్టారుకు 8 టన్నుల బాగా చివికిన పశువుల ఎరువుతో పాటు, 1 కిలో 'ట్రైకోడెర్మా హార్జియానం'తో సుసంపన్నం చేసిన 40 కిలోల వేప పిండిని పొలంలో వేయాలి.

**అన్ని బహువార్షిక పూల పంటలకు:**

ఈ వారం అధిక ఉష్ణోగ్రతల కారణంగా, ప్రాణరక్షణ కోసం ఒక రోజు విడిచి ఒక రోజు నీటిపారుదల అందించండి. మధ్యాహ్నం వేళల్లో పురుగుమందుల పిచికారీని నివారించండి, ఎందుకంటే అది ఆకులు మాడిపోవడానికి కారణం కావచ్చు.